# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 125 కృష్ణా, శుక్రవారం 30 - 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జ్‌లు
- నియోజక వర్గ ఇన్‌చార్జ్‌లు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## నేతన్నలకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్.. ఏప్రిల్ నుంచి కొత్త స్కీమ్..



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 29, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ నేతన్నల ఇళ్లల్లో వెలుగులు నింపేందుకు ఏప్రిల్ 1 నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత అధికారిక ప్రకటన చేశారు. ఈ పథకాన్ని ప్రభుత్వం రెండు విభాగాలుగా విభజించి లబ్ధిదారులను ఎంపిక చేసింది. తద్వారా అటు చేనేత, ఇటు మరమగ్గాల కార్మికులకు మేలు జరగనుంది. చేనేత మగ్గాల కార్మికులకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. దీంతో 93 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరనుంది. మర మగ్గాలు కార్మికులకు నెలకు 500 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ అందించనున్నారు. దీంతో 10,534 కుటుంబాలకు లబ్ధి జరగనుంది.

నేతన్నల జేబుల్లో మిగిలే సొమ్ము ఎంత?

సాధారణంగా ఒక చేనేత కార్మికుడు మగ్గం నేయడానికి వాడే విద్యుత్ ఖర్చు వారిపై పెను భారంగా మారుతోంది. ఈ పథకం ద్వారా సగటున ఒక కుటుంబానికి నెలకు రూ. 720 వరకు విద్యుత్ బిల్లు తగ్గుతుంది. ఏడాదికి సుమారు రూ. 8,640 నేతన్నల కుటుంబాలకు ఆదా అవుతుంది. ఈ మిగులు ఆదాయం వారి కుటుంబ అవసరాలకు, పిల్లల చదువులకు ఎంతో తోడ్పడనుంది. హామీలు అమలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతన్నల కష్టాలను స్వయంగా చూశారని, అందుకే పాదయాత్రలో ఇచ్చిన హామీని ఇప్పుడు అమలు చేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. కేవలం విద్యుత్ మాత్రమే కాకుండా చేనేత కార్మికుల కోసం మరికొన్ని సంక్షేమ చర్యలు కూడా ప్రభుత్వం తీసుకుందని ఆమె గుర్తు చేశారు. చేనేత కార్మికులకు పెన్షన్ వయస్సును 50 ఏళ్లకు తగ్గించడంతో పాటు నెలకు రూ. 4,000 పెన్షన్ అందిస్తూ వారి వృద్ధాప్యానికి భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. వస్త్ర పరిశ్రమలో ఎదురవుతున్న పోటీని తట్టుకోలేక, విద్యుత్ బిల్లుల భారంతో ఇబ్బంది పడుతున్న నేతన్నలకు ఈ ఉచిత విద్యుత్ నిర్ణయం ఒక గొప్ప బూస్ట్ అని చెప్పొచ్చు.

## తిరుమల లడ్డూ నెయ్యిలో కల్తీ జరిగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 29, తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి వాడే నెయ్యి విషయంలో గత వైసీపీ ప్రభుత్వం భారీ అక్రమాలకు పాల్పడిందని రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. కల్తీ నెయ్యి అంశంపై చర్చించేందుకు దమ్ము, ధైర్యం ఉంటే ఈ నెల 11న జరిగే అసెంబ్లీ సమావేశాలకు 11 మంది సభ్యులతో రావాలని వైసీపీ అధినేత జగన్ కు సవాల్ విసిరారు.ఇవాళ అమరావతిలో మీడియాతో మాట్లాడిన కొల్లు రవీంద్ర, జగన్ ఐదేళ్ల పాలనలో శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేసే అపవిత్ర కార్యానికి తెరలేపారని తీవ్రంగా విమర్శించారు. కేవలం దోపిడీ కోసమే తనకు అనుకూలమైన డెయిరీలకు లబ్ధి చేకూర్చేందుకు నిబంధనలు సడలించారని ఆరోపించారు. 4 లక్షల లీటర్ల ఆవుపాలు కావాలనే నిబంధనను ఎందుకు ఎత్తివేశారు పాలే లేని డెయిరీలకు నెయ్యి ఆర్డర్లు ఇచ్చి, హవాలా రూపంలో ముడుపులు అందుకున్నారు అని దుయ్యబట్టారు.రసాయనాలతో తయారు చేసిన ఈ నెయ్యిలో జంతు కొవ్వు అవశేషాలు కూడా ఉన్నట్లు ప్రాథమికంగా తెలిసిందని మంత్రి తెలిపారు. లడ్డూ కోసం వాడిన నకిలీ పదార్థాల్లో మోనో గ్లిజరైట్, మీటా క్యారటిన్, ఎసిడిక్ యాసిడ్, లాక్టిక్ యాసిడ్ వంటి రసాయనాలు వెలుగు చూశాయని వివరించారు. మోనో గ్లిజరైట్‌లో జంతు లేదా వెజిటేబుల్ కొవ్వు ఉండే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారని పేర్కొన్నారు.జగనే ఒక కల్తీ. కల్తీ నాయకులతో గత ఐదేళ్లు కల్తీ ప్రభుత్వాన్ని నడిపారు. దైవంపై నమ్మకం లేకపోవడం వల్లే తిరుమలపై ఇలాంటి అపవిత్ర కుట్రలకు పాల్పడ్డారు. దేవుడితో ఆటలాడిన జగన్ అందుకు తగ్గ ఫలితం అనుభవించి తీరుతారు అని కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక వచ్చాక మరిన్ని వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన స్పష్టం చేశారు.

## కెమికల్స్ వాడి శ్రీవారి లడ్డూ తయారు చేశారు.. జగన్ అండ్‌కోపై మంత్రి సత్యకుమార్ ధ్వజం




క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 29, ప్రకాశం, జనవరి 29 వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో తిరుపతి లడ్డూను కల్తీ చేశారని.. ఆ పాపం జగన్ అండ్‌కోదేనని ధ్వజమెత్తారు. కోట్లాదిమంది భక్తులు ఆరాధించే తిరుమల లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడారని సిట్ నివేదిక ఇచ్చిందని ప్రస్తావించారు. కెమికల్స్ ఉపయోగించి లడ్డూ తయారు చేశారని ఆగ్రహించారు. రూ.250 కోట్ల అవినీతి చేసిన వాళ్లని జైలుకు పంపితే దాన్ని రెడ్‌బుక్ రాజ్యాంగం అని ఎలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు.

రప్పా రప్పా అన్న వాళ్లని వదిలేయాలి.. ప్రకాశం జిల్లాలో మంత్రి సత్యకుమార్ గురువారం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తప్పు చేసిన వాళ్లని వదిలేయాలండి, రప్పా రప్పా అన్న వాళ్లని వదిలేయండి, తలలు ఎగరేసి నరుకుతామనే వాళ్లని ఉపేక్షించాలనేలా జగన్ మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీల వల్ల.. ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని స్పష్టం చేశారు.


జగన్ మాటలు నవ్వువస్తోంది.. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఓ వ్యక్తిగత విషయాన్ని వైసీపీ బూతద్దంలో చూపిస్తోందని మంత్రి సత్యకుమార్ దుయ్యబట్టారు. 'వ్యక్తిగత విషయాలను కూటమి ప్రభుత్వానికి రుద్దే ప్రయత్నం వైసీపీ చేస్తోంది. జగన్ మాటలు చూసి ఆయన అవగాహన రాహిత్యంపై నవ్వొస్తోంది. సొంత బాబాయ్‌కు గొడ్డలి పోటు వేసి గుండెపోటుగా నమ్మించాలని జగన్ చూశారు. సొంత చెల్లెలి మీదే తండ్రిని చంపిన కేసు మోపేందుకు కుట్రపన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి భూములు కొట్టేయాలని ప్రయత్నించారు. సొంత ఖజానా నింపుకోవడం కోసం నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీయడం జగన్‌కు పాపంగా అనిపించడం లేదు. ప్రజా సమస్యలు ప్రస్తావించకుండా బాధ్యతలు విస్మరించి అసత్య ప్రచారాలు చేసుకుంటున్నారు' అని మంత్రి ధ్వజమెత్తారు. జగన్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి..కదిరిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గర్భిణి మరణిస్తే.. ఆస్పత్రి మూసివేశామని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. 'ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించినట్లుగా వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంపై గౌరవముంటే జగన్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. వారానికి ఒకరోజు విజిటర్ పొలిటీషియన్‌లా జగన్ ఏపీకి వచ్చి పోతున్నారు. జగన్‌కు ఇప్పటికే ప్రజలు గుణపాఠం చెప్పారు. ఆత్మ విమర్శ చేసుకుని సరైన మార్గంలోకి రాకపోతే.. మీ రాజకీయ సమాధి మీరే కట్టుకున్నట్లే. ఏపీలో అమాయకులను మా ప్రభుత్వం అరెస్ట్ చేయలేదు. మద్యం కేసులో ఉన్నవాళ్లు, ప్రజల ప్రాణాలు తీసినవాళ్లు, పోలింగ్ బూత్‌ల్లోకి వెళ్లి గొడ్డలితో దాడులు చేసిన వాళ్లే అరెస్టయ్యారు' అని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏపీలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష




క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 29, రాష్ట్రంలో రోడ్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం 2 లేన్లుగా ఉన్న జాతీయ రహదారులను 4 లేన్లుగా విస్తరించేందుకు తక్షణమే ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ విస్తరణ, రాష్ట్ర రహదారుల అభివృద్ధి, రోడ్ డెన్సిటీ పెంపుదల వంటి కీలక అంశాలపై చర్చించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్‌హెచ్ ప్రాజెక్టుల పురోగతిని, కొత్తగా చేపట్టాల్సిన రహదారుల నిర్మాణం గురించి అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టుల అమలులో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఒక బెంచ్‌మార్క్‌గా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పనుల్లో నాణ్యత, వేగం పాటించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, జాతీయ రహదారుల సంస్థ కు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## ఏపీలో బార్ లైసెన్సుల వేట: 301 ఖాళీలకు రీనోటిఫికేషన్ విడుదల



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 29, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం వ్యాపారులకు ప్రభుత్వం మరో కీలక అవకాశాన్ని కల్పించింది. 2025–28 బార్ పాలసీలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మిగిలిపోయిన 301 బార్ లైసెన్సుల కేటాయింపు కోసం ఎక్సైజ్ శాఖ తాజాగా రీనోటిఫికేషన్ జారీ చేసింది. గతంలో జరిగిన నోటిఫికేషన్ ప్రక్రియలో వివిధ కారణాల వల్ల భర్తీ కాకుండా ఉన్న ఈ లైసెన్సులను ఇప్పుడు ఓపెన్ కేటగిరీ కింద భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన ఆసక్తిదారులందరూ ఈ వేలంలో పాల్గొనేందుకు మార్గం సుగమం అయింది.

ఈ లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు తమ అప్లికేషన్లను సమర్పించవచ్చు. ప్రభుత్వం ఈసారి అభ్యర్థుల సౌకర్యార్థం అటు ఆన్‌లైన్ విధానంతో పాటు ఇటు ఆఫ్‌లైన్ పద్ధతిలో కూడా దరఖాస్తులను స్వీకరిస్తోంది. నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకున్న వారిని మాత్రమే తదుపరి ఎంపిక ప్రక్రియకు పరిగణనలోకి తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ ఫీజులు మరియు ఇతర నిబంధనల విషయంలో పాత మార్గదర్శకాలనే ప్రభుత్వం అనుసరిస్తోంది. ఎంపిక ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు ప్రభుత్వం మరోసారి లక్కీ డిప్ (లాటరీ) విధానాన్ని ఎంచుకుంది. దరఖాస్తుల స్వీకరణ ముగిసిన మరుసటి రోజే, అంటే ఫిబ్రవరి 5వ తేదీన, కలెక్టర్ల సమక్షంలో ఈ డ్రా నిర్వహించనున్నారు. అత్యంత పారదర్శకంగా, బహిరంగంగా నిర్వహించే ఈ ప్రక్రియ ద్వారా అదృష్టవంతులను ఎంపిక చేసి బార్ లైసెన్సులను కేటాయించనున్నారు. ఈ విధానం వల్ల ఎటువంటి సిఫార్సులకు తావు లేకుండా అర్హులైన వారికి లైసెన్సులు దక్కుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

ఈ కొత్త నోటిఫికేషన్ ద్వారా రాష్ట్ర ఖజానాకు అదనపు ఆదాయం సమకూరడంతో పాటు, మద్యం వ్యాపారంలో ఉన్న చిక్కుముడులు వీడుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. 2028 వరకు చెల్లుబాటు అయ్యే ఈ లైసెన్సుల కోసం వ్యాపార వర్గాల్లో ఇప్పటికే భారీ పోటీ నెలకొంది. ముఖ్యంగా ప్రధాన నగరాల్లో ఉన్న ఖాళీ బార్ల కోసం దరఖాస్తులు వెల్లువెత్తే అవకాశం ఉంది. ఎక్సైజ్ శాఖ అధికారులు అన్ని జిల్లాల్లో ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు పూర్తి చేశారు.

# ఆకట్టుకుంటున్న ఫ్లవర్ షో

**విశాఖ ఉత్సవ్‌లో భాగంగా సిటీ సెంట్రల్ పార్కులో ప్రారంభం**
**భారీగా సందర్శకులు రాక**
**ఆర్కే బీచ్‌లో ప్రధాన వేదికపై అభిజిత్ నాయర్ సంగీత విభావరి**
**స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాప్) అధికారుల పర్యవేక్షణలో బీచ్ వాలీబాల్, కబడ్డీ పోటీలు**
**నేడు ఏయూ మైదానంలో ముగ్గుల పోటీలు**
**సన్ ఇంటర్నేషనల్‌లో వంటల పోటీలు**
**ఆర్‌కే బీచ్‌లో గాయకుడు రామ్ మిరియాల సంగీత విభావరి**



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 29,** విశాఖపట్నం, జనవరి 29 విశాఖ ఉత్సవ్‌లో భాగంగా సిటీ సెంట్రల్ పార్కులో ఏర్పాటుచేసిన ఫ్లవర్ షో సందర్శకులను ఆకట్టుకుంటోంది. అందరికీ అందుబాటులో నగరం మధ్యన ఉండడంతో గురువారం పెద్దఎత్తున సందర్శకులు భారీగా తరలివచ్చారు. మరోవైపు ఆర్కే బీచ్‌లో ప్రధాన వేదికపై సంగీత కళాకారుడు అభిజిత్ నాయర్ ప్రదర్శన యువతను అలరించింది. ఆయన ఆలపించిన గీతాలు మైమరిపించాయి. ఫుడ్ స్టాళ్లు రద్దీగా మారాయి. మంగమారిపేటలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మత్స్యకారులకు బోట్ల పోటీలు ప్రారంభించారు. ఇంటాక్ సాయంతో యువతకు ట్రెజర్ హంట్ కార్యక్రమం ఏర్పాటుచేశారు. మరోవైపు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాప్) అధికారుల పర్యవేక్షణలో బీచ్ వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఏయూ మైదానంలో శుక్రవారం ఉదయం ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. అదేవిధంగా సాగర్‌నగర్‌లోని సన్ ఇంటర్నేషనల్‌లో వంటల పోటీలు, వైజాగ్ క్రౌన్ ఫైనల్ పోటీలు జరగనున్నాయి. ఆర్‌కే బీచ్‌లో శుక్రవారం సినీ గాయకుడు రామ్ మిరియాల సంగీత విభావరి ఏర్పాటుచేశారు.

పుష్ప ప్రదర్శనే ప్రత్యేక ఆకర్షణ: ఎమ్మెల్యే గంటా

విశాఖ ఉత్సవ్‌లో పుష్ప ప్రదర్శనే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రశంసించారు. సిటీ సెంట్రల్ పార్కులో వీఎంఆర్‌డీఏ ఏర్పాటుచేసిన పుష్ప ప్రదర్శనను గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో కలిసి గురువారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ విశాఖ ఉత్సవాలను గతంలో తెలుగుదేశం ప్రభుత్వమే ప్రారంభించిందని, వైసీపీ హయాంలో ఎటువంటి ఉత్సవాలు చేయలేదని, మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం వాటిని భారీఎత్తున చేపట్టిందన్నారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంటుందన్నారు. కొత్తగా సైకత శిల్పాలను కూడా జత చేశారని, అవి బాగున్నాయంటూ వాటిని తీర్చిదిద్దిన కళాకారుడిని ఎమ్మెల్యేలు పుష్పగుచ్ఛంతో అభినందించారు. వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ మూడు రోజులూ ఉచితంగానే ప్రవేశం కల్పిస్తున్నామన్నారు. అనకాపల్లిలో కూడా శుక్రవారం నుంచి పుష్ప ప్రదర్శన ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ సెక్రటరీ మురళీకృష్ణ, సీఈ వినయకుమార్, ఎస్‌ఈ భవానీశంకర్, సీయూపీ శిల్ప, సీఏఓ హరిప్రసాద్, డీఎఫ్ఓ వరుణ్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. బోట్ రేస్ ఏర్పాట్లపై ఎమ్మెల్యే గంటా అసంతృప్తి మొక్కుబడి తంతుగా చేస్తున్నారంటూ అధికారులపై ఆగ్రహం

విశాఖ ఉత్సవ్‌కు తగిన ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలమయ్యారని, మమ అనిపించేలా వ్యవహరించారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అసహనం వ్యక్తం చేశారు. భీమిలి మండలం మంగమారిపేట తీరంలో గురువారం ఇంజన్ బోట్ రేస్‌ను కలెక్టర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ ఇవేనా బోట్ రేస్ ఏర్పాట్లు...ఒక టెంట్ వేస్తే సరిపోతుందా అని అధికారులపై మండిపడ్డారు. ఎలాంటి ప్రచారం చేయకుండా, జనం ఎవరూ లేకుండా ఉత్సవాలు మొక్కుబడి తంతుగా సాగుతున్నాయని విమర్శించారు. ఎవరికోసం ఉత్సవాలు చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ ప్రతిష్ఠకు సంబంధించిన విశాఖ ఉత్సవ్ నిర్వహణను మమ అనిపించి, ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారని మత్స్య శాఖ జేడీ లక్ష్మణరావును నిలదీశారు. అయితే పడవలను మాత్రమే ఏర్పాటుచేయాలని తనకు చెప్పారని...మిగిలిన ఏర్పాట్లు టూరిజం అధికారి మాధవి, స్పోర్ట్స్ అధికారి జూన్ గాలియట్ చేయాల్సి ఉందని జేడీ వివరించారు. ఈ దశలో కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జోక్యం చేసుకుని పడవల పోటీలకు నోడల్ అధికారిగా నియమించినందున మొత్తం బాధ్యత జేడీదేనని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా అధికారుల తీరు సరిగా లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. కాగా తాను వస్తున్నానని తెలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చారని, ప్రజలు ఎవరూ లేరని, ప్రచారం జరిగి ఉంటే ఎంతోమంది వచ్చేవారని గంటా అన్నారు. అంతేకాకుండా భీమిలిలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న వారికి ఎండింగ్ పాయింట్ తెలియజేయకపోవడంపైనా అసహనం వ్యక్తం చేశారు.

# ప్రపంచ స్థాయిలో ఉండేలా అమరావతి నిర్మాణం:



**క్రైం కౌంటర్ న్యూస్,** న్యూఢిల్లీ, జవనరి 29: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ మేరకు ఢిల్లీలో ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ బెంగళూరులో ఉంటూ.. అప్పుడప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌కు వచ్చి రాష్ట్ర సంబంధిత అంశాలను కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం 19 నెలల్లో 10 రోజులైనా ఆంధ్రప్రదేశ్‌లో నివాసమున్నారా? అని జగన్‌ను ప్రశ్నించారు ఎంపీ. కనీసం ఈ రాష్ట్రం గురించి వైసీపీ అధినేతకు తెలుసా అని నిలదీశారు. రాష్ట్రంలో జగన్ పాలనను ప్రజలు తిరస్కరించి బుద్ధి చెప్పారని అన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని ఎంపీ తెలిపారు.

ఆ విషయం సీఎంకు తెలుసు..

జగన్ పాలనలో చేసిన అప్పులను తీర్చేందుకు.. చంద్రబాబు అనుభవం, వ్యూహాలతో రాష్ట్రాన్ని గాడినపెట్టారని అప్పలనాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరగొద్దని, పారిశ్రామికవేత్తలు రావొద్దని జగన్ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. పెట్టుబడుల కోసం దావోస్‌కు ఎక్కువసార్లు వెళ్లిన సీఎంలు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు మాత్రమేనని.. పారిశ్రామిక అభివృద్ధి జరిగితే రాష్ట్ర పురోగతి సాధ్యమవుతుందని ఆయనకు తెలుసన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు చేసిన అభివృద్ధికి నాంది పలుకుతున్న పరిస్థితి ఉందని చెప్పారు.

భక్తులకు సమాధానం చెప్పండి..

జగన్ ముఠా సభ్యులు మాట్లాడుతున్న తీరుపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యి జరిగిందని ఆరోపణలు చేసి దొరికిపోయిన సందర్భాలు చూశామని, ఏదీ జరగలేదని వారు మీడియా, సోషల్ మీడియాల ద్వారా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కల్తీ నెయ్యి విషయంలో సిట్ ఆధారాలతో సహా నిరూపించిందన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీశారని.. వారికి వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో తిరుమలను ఆదాయంగా మార్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీశారని ఆరోపించారు. జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు.

టీడీపీది కీలక పాత్ర.. దేశం, రాష్ట్ర అభివృద్ధిలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోందని అప్పలనాయుడు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు.. నాలుగు పిల్లర్లుగా రాష్ట్రాన్ని దేశంలో ఉన్నతస్థానానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. అమరావతిలో బ్రహ్మాండంగా, ప్రపంచ స్థాయిలో ఉండే విధంగా నిర్మాణం జరుగుతోందన్నారు. పోలవరం, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, రాయలసీమ అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారంటూ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఏపీలో ప్రతి కుటుంబంలో ఒకరికి ఉపాధి,,,, మంత్రి కీలక ప్రకటన





**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 29,** ఉత్తరాంధ్ర కాఫీ రైతులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అరకు కాఫీ తోటలను పర్యాటకంతో అనుసంధానం చేసేలా ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు. తద్వారా గిరిజన రైతులకు మరింత లాభం చేకూర్చేలా కాఫీ ఎక్స్ పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ మేరకు ఏపీ మహిళా, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో కలిసి అరకు ఉత్సవ్ -2026లో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి దుర్గేశ్ మాట్లాడారు. ప్రతి గిరిజన రైతు కుటుంబంలో ఒకరికి.. పర్యాటక రంగంలో ఉపాధి కల్పించడమే లక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రాబోయే పదేళ్లలో ఈ లక్ష్యాన్ని చేరుకోవడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆయన చెప్పారు. కాగా, 'అరకు ఉత్సవం- 2026' ఇక్కడి సంస్కృతిని కాపాడుతూ.. ఈ ప్రాంత అభివృద్ధికి బాటలు వేస్తుందని తాను భావిస్తున్నట్లు మంత్రి దుర్గేశ్ చెప్పారు.

మరోవైపు, ఈ ప్రాంతంలో స్థానికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు మంత్రి కందుల దుర్గేశ్. అందులో భాగంగా అరకు, పాడేరు, లంబసింగిలో.. 60 హోమ్ స్టేలను గుర్తించినట్లు వెల్లడించారు. అరకు హరిత యాత్రి నివాస్‌లో గదుల సంఖ్యను 40 నుంచి 60కి పెంచినట్లు చెప్పారు. మత్ర మయూరి రిసార్ట్‌లో 65 నుంచి 98కి, తైడ జంగిల్ బెల్స్‌లో 13 నుంచి 26కి గదుల సంఖ్యను పెంచామని మంత్రి దుర్గేశ్ పేర్కొన్నారు.

అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తూర్పు తీరం. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తూర్పు తీరాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా మార్చడానికి కూటమి ప్రభుత్వం సంకల్పించుకుందని పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్ చెప్పారు. జల్- జంగిల్- జమీన్ స్ఫూర్తితో అరకు ప్రాంతాన్ని పర్యావరణహిత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దామని చెప్పారు. దాంతోపాటు 2014-15లో కేంద్ర పర్యాటక శాఖ తీసుకొచ్చిన స్వదేశీ దర్శన్ పథకం 2.0 కింద.. రూ. 29.88 కోట్లతో బొర్రా గుహలను అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. ఇక్కడ అత్యాధునిక లైటింగ్, ఫ్లోరింగ్, ప్రాజెక్ట్ మ్యాపింగ్, సేఫ్టీ రేయిలింగ్స్, పార్కింగ్, విజిటర్స్ ఎమినిటీస్, రెస్టారెంట్స్.. వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తామని చెప్పారు. ఇక రూ. 42.30 కోట్లతో హరిత రిసార్ట్స్‌ను కూడా అప్‌గ్రేడ్ చేస్తామని తెలిపారు. మొత్తంగా అరకును అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేశ్ చెప్పారు.

# మారదా..గోదారి! కాటన్ బ్యారేజీకి రూ.146 కోట్లు

**డిసెంబర్‌లో టెండర్లు..ఎందుకో జాప్యం**
**117 గేట్లు మార్చాలని సీడబ్ల్యూసీ హెచ్చరిక**
**పట్టించుకోని వైసీపీ.. కూటమి చొరవతో నిధులు**



**క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 29,** కాటన్ బ్యారేజీ లేని గోదావరి జిల్లాలను ఊహించగలమా..? కష్టమే.. ఆ బ్యారేజీ లేకపోతే ఐదు జిల్లాల్లో లక్షలాది ఎకరాలు బీడువారతాయి.. చెరువులు ఎండిపోతాయి.. గొంతులు తడారిపోతాయి.. అయినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం.. 2022లో 117 గేట్లు మార్చాలని సీడబ్లుసీ నిపుణులు హెచ్చరించినా పట్టించుకోలేదు.. ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు పరిశీలించి సమస్యను విన్నవించినా.. ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు పంపినా గాలి కొదిలేశారు.. కూటమి ప్రభుత్వంలో రూ.146 కోట్లు నిధులు మంజూరు చేయిం చినా నేటికీ పనులు ఆరంభం కాలేదు.. బ్యారేజీపై ఎందుకో ఈ చిన్నచూపు అర్థం కావడంలేదు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీకి పూర్వ వైభవం తేవాలని ప్రభు త్వం నిర్ణయించి.. నిధులు కేటాయించినా.. ఇప్పటి వరకూ ప్రగతి కనిపించడం లేదు. ఈ వేసవిలోనే పనులు ఆరంభిస్తే బ్యారేజీ పనులు త్వరగా పూర్తయ్యే అవకాశం ఉంది. అయితే ఇప్పటికీ టెండర్ల ప్రక్రియలో కదలిక లేదు. గత వైసీపీ ప్రభుత్వంలో బ్యారేజీ నిర్వహణ గాలికొదిలేయడంతో మర మ్మతులకు గురైం ది. ఢిల్లీలోని సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) 2022లో స్వయంగా పరిశీలించి తక్షణం బ్యారేజీకి మరమ్మతులు చేయకపోతే సమస్య ఉత్పన్నమవుతుందని అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. తర్వాత ప్రపంచ బ్యాంక్ నిపుణుల బృందం బ్యారేజీ పరిశీలించి 175 గేట్లకు 117 గేట్లు కొత్తవి అమర్చాలని సూచించినా పట్టింపేలేదు. దీంతో కూటమి ప్రభుత్వంలో నిధులు మంజూరు చేయించినా ఎందుకో గోదావరి దారిలో మార్పులేదు.

146 కోట్లు నిధులు

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రాగానే బ్యారే జీని డ్యామ్ రిహేబిటేషన్ అండ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం(డ్రిప్)లో పెట్టారు. మొత్తం రూ.150 కోట్లతో ప్రతిపాద నలు పంపగా.. రూ.146 కోట్లకు అనుమతి ఇచ్చి శాంక్షన్ చేశారు. దీంతో బ్యారే జికి మంచిరోజులొచ్చాయని సంబరపడ్డారు. డిసెం బర్‌లో టెండర్ల ప్రక్రియ ఆరంభమైనా ఎందుకో నత్తనడక నడుస్తోంది. ?ధవళేశ్వరం నుంచి విజ్జేశ్వరం వర కూ 7 కి.మీ పొడవున బ్యారేజికి 175 ఫ్లడ్ గేట్లు, 22 స్లూయిజ్‌లు కలిసి మొత్తం 197 ఉన్నాయి. ప్రతి ఏడాది వర్షాకాలంలో వరద ఉధృతి ధవళేశ్వరం కాటన్ బ్యారేజిని తాకుతోంది. అనంతరం 175 గేట్ల ద్వారా అంబేద్కర్ కోనసీమ జిల్లా గుండా సముద్రంలోకి కలుస్తోంది. ప్రతి ఏటా వేలాది క్యూసెక్కుల నీరు బ్యారేజి గుండా వెళుతుంది. ఇలా ప్రతి ఏడాది వేల టీఎంసీల నీరు వృథాగా పోతోంది.గత ప్రభుత్వం అసలు బ్యారేజీని పట్టించుకోకపోవడంతో చాలా గేట్లు నిర్వహణ కష్టమ వుతోంది. ఆపరేట్ చేసే సమయంలో అవి మొరాయిస్తున్నాయి.నాడు ప్రతిపాదనలు పంపినా గాలికే..

ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ పరిధిలో తూర్పుగోదావరి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి,ఏలూరు జిల్లాల్లోని 10.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు బ్యారేజి వల్లే నీరు అందుతుంది. 2 కోట్ల మంది ప్రజలకు మంచినీరు,పలు పరిశ్రమల అవసరాలు,చేపలు చెరువులకు నీరిస్తోంది. ఈ బ్యారేజి మొదట 1852లో నిర్మించారు. 1862-67 నుంచి 1936 వరకు ఎత్తు పెంచుకుంటూ వచ్చారు. 1970లో కొత్త బ్యారేజి పనులు ఆరంభించి 1982లో గోదావరి మీద ధవళేశ్వరం విజ్జేశ్వరం మధ్య 7 కిలోమీటర్ల పొడవున బ్యారేజి నిర్మించారు. దానికి కాటన్ బ్యారేజి అని పేరు పెట్టారు.బ్యారేజి రాక ముందు గోదావరి నీరంతా సముద్రంలోకి పోయేది. పొలా లన్నీ బీళ్లుగా ఉండేవి. బ్యారేజీ నిర్మాణం తరువాత గోదావరి జిల్లాలు సస్యశ్యామలంగా మారాయి.ఇంత ప్రాధాన్యత ఉన్నా గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదు. సీడబ్యూసీ నిపుణులు 117 గేట్లు మార్చేయాలని చెప్పినా పట్టించుకోలేదు.ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు పంపినా గాలికొదిలేశారు. కూటమి ప్రభుత్వంలోనైనా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు ఆరంభించాలని రైతాంగం కోరుతున్నారు.

# అజిత్ పవార్ విమాన ప్రమాదంపై కేంద్రం సీరియస్



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 29, మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం ప్రమాదానికి గురికావడం రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటన తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న మహారాష్ట్ర మరో ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, దీనిపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని కోరుతూ కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడికి ప్రత్యేకంగా లేఖ రాశారు. ప్రముఖ నాయకులు ప్రయాణించే విమానాల భద్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని, ఈ ప్రమాదం వెనుక ఉన్న సాంకేతిక లోపాలు లేదా ఇతర కారణాలను నిశితంగా పరిశీలించాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

ఫడణవీస్ రాసిన లేఖకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తక్షణమే స్పందించారు. ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఇప్పటికే ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఙూూ×దీ)ను ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. విమానయాన రంగంలో భద్రతా ప్రమాణాలను పర్యవేక్షించే ఈ అత్యున్నత సంస్థ, ప్రమాద స్థలానికి చేరుకుని ప్రాథమిక ఆధారాలను సేకరిస్తోందని ఆయన స్పష్టం చేశారు. బాధ్యులెవరైనా సరే విడిచిపెట్టబోమని, విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.

దర్యాప్తులో భాగంగా అత్యంత కీలకమైన 'బ్లాక్ బాక్స్'ను అధికారులు ఇప్పటికే స్వాధీనం చేసుకున్నట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. విమానం గాలిలో ఉన్నప్పుడు జరిగిన సంభాషణలు, సాంకేతిక పారామితులను విశ్లేషించడానికి ఈ బ్లాక్ బాక్స్ డేటా కీలకం కానుంది. ఇంజన్ వైఫల్యమా లేక వాతావరణ పరిస్థితుల వల్ల ఈ ప్రమాదం జరిగిందా అనే కోణంలో నిపుణులు పరిశీలిస్తున్నారు. బ్లాక్ బాక్స్‌లోని సమాచారం విశ్లేషించిన తర్వాతే ప్రమాదానికి గల అసలు కారణాలు బయటపడతాయని విచారణాధికారులు భావిస్తున్నారు. భవిష్యత్తులో వివిఐపిల ప్రయాణాల సమయంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా నిబంధనలను అమలు చేస్తామని కేంద్ర మంత్రి ధీమా వ్యక్తం చేశారు. విమానాల నిర్వహణలో ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దడానికి కొత్త ప్రోటోకాల్స్ రూపొందిస్తామని తెలిపారు. ప్రజలు మరియు ప్రముఖుల ప్రాణాలకు రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యతని, ఈ విచారణను అత్యంత పారదర్శకంగా పూర్తి చేస్తామని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# టెన్షన్ టర్న్లు..! చింతూరు - మారేడుమిల్లి ఘాట్ రోడ్డు వ్యూ

**రోడ్డులో తరచూ ప్రమాదాలు**

**ప్రమాదకరంగా పది మలుపులు**

**గడచిన పదేళ్లలో ఎన్నో సంఘటనలు**

**భయపడిపోతున్న వాహనదారులు**

**రహదారిని వెడల్పు చేయాలని కోరుతున్నా**

**పట్టించుకోని అధికారులు**



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 29, చింతూరు – మారేడుమిల్లి ఘాట్ రోడ్డు తరచూ ప్రమాదాలతో రక్తమోడుతోంది. గడచిన పదేళ్లలో 25 ప్రమాదాలు జరిగితే 22 మంది ప్రాణాలు కోల్పోగా 65మంది తీవ్రంగా గాయపడ్డారు. మొత్తంగా 30 కి.మీ మేర ఉన్న ఈ ఘాట్‌లో ప్రమాదభరితంగా 10 మలుపులు ఉన్నాయి. వాటిలో దుర్గమ్మ గుడి, చైనావాల్, సోకిలేరు వ్యూ పాయింటు పరిసర ప్రాంతాల మలుపులు మరింత ప్రమాదకరం. రాజు గారి టర్నింగ్, సిలువ టర్నింగ్, వాలి సుగ్రీవుల టర్నింగ్, గొట్టాల టర్నింగ్ ఇజ్జులూరు వాగు టర్నింగ్‌లు కూడా ఈ కోవలోకే వస్తాయి. ఇటీవల దుర్గమ్మ గుడి సమీపంలో జరిగిన ప్రైవేటు బస్సు ప్రమాదంలో 9మంది ప్రాణాలు కోల్పోగా 25 మ ంది గాయపడిన విషయం విధితమే. ఇక ఇటీవల దాదాపు ఇదే ప్రాంతంలో పెను ప్రమాదం నుంచి ఆర్టీసీ బస్సు బయటపడిన సంఘటన తెలిసిందే. గడచిన పదేళ్లలో జరిగిన ప్రమాదాలను పరిగణనలోకి తీసుకుంటే వాటిలో దుర్గమ్మ గుడి వద్ద జరిగిన ప్రమాదాల్లో 11 మంది, చైనా వాల్ వద్ద జరిగిన ప్రమాదాల్లో ఐదుగురు, వ్యూ పాయి ంటు వద్ద జరిగిన ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. ఇంత జరుగుతున్నా ఆయా ప్రమాద మలుపుల వద్ద రోడ్లు భవనాల శాఖ ప్రమాదాలను నిలువరించేందుకు తీసుకుంటున్న చర్యలు అరకొర మాత్రమే. మలుపుల వద్ద ఓ వైపు ఉన్న గుట్టను డ్రిల్లింగ్ చేసి రహదారిని వెడల్పు చేయాలని, అదే దశలో లోయ వైపు సిమెంట్‌తో కాంక్రీట్ వేసి ఇనుప కంచె ఏర్పాటు చేయాలని వాహనదారులు కొన్నేళ్లుగా మొరపెట్టుకుంటున్నారు. కాగా శాశ్వత పరిష్కారం మరిచి లోయవైపు మట్టి పోసి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతు న్నాయి. దీంతో వర్షాకాలం వరద తాకిడికి మట్టి కొట్టుకపోవడం, లేదా భారీ వాహనచక్రాలు దిగి పోయి గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌కు కారణ మవుతున్నట్టు చెప్తున్నారు. వీటికి తోడు నియంత్రణ లేకపోవడంతో భారీ వాహనాలు కేవలం ఏడు మీటర్ల వెడల్పు ఉన్న ఘాట్ మీదుగా రాకపోకలు సాగించడం మరో పెద్ద సమస్యగా మారింది.

ప్రమాదం జరిగితే అంతే... 30 కిలోమీటర్ల మేర ఉన్న ఘాట్‌లో సమాచార వ్యవస్థ ఏర్పాటు చేయకపోవడంతో ఆ పరిధిలో ప్రమాదం జరిగితే ఆ సమాచారం ఇటు చింతూరు అటు మారేడుమిల్లికి చేరడంలో ఆల స్యమవుతోంది. దీంతో సకాలంలో చికిత్స అందిస్తే నిలబడే ప్రాణాలు సకాలంలో ఆసుపత్రులకు చే ర్చకపోలేకపోవడంతో దారిలోనే పోయిన ఘట నలు కూడా ఉన్నాయి. పోలవరం జిల్లా ఏర్పా టుకుతో రానున్న కాలంలో ఈ ఘాట్ మీదుగా రాకపోకలు మరింతగా పెరగనున్నాయి. మరో వైపు మోతుగూడెం, మారేడుమిల్లికి వీకండ్స్‌లో వివిధ రాష్ట్రాల నుంచి పర్యాటకుల రద్దీ రోజు రో జుకు పెరుగుతోంది. ఈ పరిణామాలను దృష్టి లోకి తీసుకొని రహదారులు, భవనాల శాఖ ఘా ట్ రోడ్డును మెరుగు పర్చాల్సిన ఆవశ్యకత ఎం తైనా ఉంది. తాజాగా జరిగిన బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో రాష్ట్ర హోంమంత్రి అనిత చింతూరు ఏరియా ఆసుపత్రి పరిధిలో విదులు నిర్వర్తించేందుకు రెస్క్యూ బృందాన్ని నియమి స్తామన్నారు. ఇది అమలులోకి రావాల్సి ఉంది.

# నేడు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం 15 అంశాలతో అజెండా

**గీతం విద్యా సంస్థలకు భూముల క్రమబద్ధీకరణ అంశంపైనే అందరి దృష్టి**

**అజెండా నుంచి ఆ అంశాన్ని తొలగించాలని విపక్షాల డిమాండ్**

**కౌన్సిల్‌హాల్‌లో హడావిడి చేయాలని వైసీపీ నిర్ణయం**

**జీవీఎంసీ వద్ద భారీగా పోలీసుల మోహరింపు**



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 29, మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) సర్వసభ్య సమావేశం శుక్రవారం జరగనున్నది. మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకునేందుకు 15 అంశాలతో అజెండా తయారుచేసి సభ్యులకు పంపిణీ చేశారు. గీతం విశ్వవిద్యాలయం ఆధీనంలో ఉ న్న 54.76 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆ సంస్థకు క్రమబద్ధీకరించే అంశాన్ని అజెండాలో చేర్చడంతో ఈ కౌన్సిల్ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. గీతం సంస్థకు భూముల క్రమబద్ధీకరణను వైసీపీతోపాటు సీపీఐ, సీపీఎం వ్యతిరేకిస్తున్నాయి. ఆ అంశాన్ని కౌన్సిల్ అజెండా నుంచి తొలగించాలని కోరుతూ వైసీపీ, సీపీఎం కార్పొరేటర్లు ఇప్పటికే మేయర్ పీలా శ్రీనివాసరావుతోపాటు జీవీఎంసీ అదనపు కమిషనర్లకు వినతిపత్రాలు అందజేశారు. ఇదే అంశంపై జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేసేందుకు వైసీపీ నేతలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అలాగే సీపీఐ కూడా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదుట ధర్నాకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు ముందుజాగ్రత్తగా జీవీఎంసీ ఎదుట పెద్దఎత్తున బలగాలను మోహరిస్తున్నారు. అజెండా నుంచి గీతం భూముల అంశాన్ని తొలగించినట్టు ప్రకటించిన తర్వాత చర్చ ప్రారంభించాలని పట్టుబట్టాలని వైసీపీ కార్పొరేటర్లు భావిస్తున్నారు. ఈ విషయంలో అవసరమైతే పోడియం వద్దకు వెళ్లి హడావిడి చేయాలని నేతల నుంచి కార్పొరేటర్లకు ఆదేశాలు అందినట్టు తెలిసింది. వైసీపీ కార్పొరేటర్ల ఎత్తుకు కూటమి కార్పొరేటర్లు ఎలా పైఎత్తు వేస్తారనేది ఆసక్తికరంగా మారింది. కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహ,ప్రతివ్యూహాలపై అధికార కూటమి కార్పొరేటర్లు, వైసీపీ కార్పొరేటర్లు ఇప్పటికే షాడో సమావేశాలు ఏర్పాటుచేసుకుని కార్యాచరణ రూపొందించుకున్నారు. గీతం అంశం నేపథ్యంలో శుక్రవారం కౌన్సిల్ సమావేశం ఎలా జరుగుతుందనే దానిపై ఇరువర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# తెలుగు సాహిత్యానికి వన్నె తెచ్చిన వేటూరి



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 29, తుని రూరల్, జనవరి 29 తెలుగు సాహిత్యానికి, తెలు గు పాటకు వన్నె తెచ్చిన వ్యక్తిగా వే టూరి చిరస్థాయిలో నిలిచిపోతారని... వేటూరి కలానికి అన్ని వైపులా పదునుండేదని ప్రముఖ తెలుగు సినీ గేయ రచయిత కాసర్ల శ్యామ్ అన్నారు. గురువారం కాకినాడ జిల్లా తుని చిట్టూరి మెట్రో ప్రాంగణంలో వేటూరి సాహితి పీఠం, శ్రీప్రకాష్ కల్చరల్ అసో సియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేటూరి జయంతి వేడుకల్లో ఈ ఏడాది పంచమదశ (15వ) వేటూరి కవితా పురస్కారాన్ని కాసర్ల శ్యామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేటూరి పాటల్లో నవరసాలు పొంగి పొర్లు తాయని, ఎలాంటి భావానైనా పలికించ గలిగే శక్తి ఆయనకే సాధ్యమన్నారు. ఆ మహాను భావు డి జయంతి వేడుకలు ఇంత ఘనంగా జరగడం తెలుగు సాహిత్యానికి ఇస్తున్న గౌరవం అన్నారు. 2003లో సినీ పరిశ్రమకు వచ్చిన తనకు మహా త్మా సినిమాలో నీలపురి గాజుల పాటతో గుర్తిం పు వచ్చిందన్నారు. తన పాట ఒక్కటి కూడా బాలు పలకపోవడం, వేటూరిని కలవకపోవ డమే తన జీవితంలో తీరని లోటన్నారు. జేబు సంతృప్తి కాకుండా జాబు సంతృప్తి కావాల న్నారు. మా తరంలో మేము చూసిన అన్నమ య్య వేటూరి అని.. నా పల్లె నాతల్లి పాటలో ఉండడం వల్లే తాను జాతీయ గేయ రచయిత పురస్కారం అందుకున్నానన్నారు. శ్రీప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కా ర్యదర్శి, వేటూరి సాహితి పీఠం ప్రధాన కార్యదర్శి సీహెచ్. విజయ్‌ప్రకాష్, వ్యవస్థాపక కార్యదర్శి కేఆర్ జే.శర్మ కాసర్ల శ్యామ్‌ని వేటూరి పురస్కారంతో ఘనంగా సత్కరించారు. తుని, పాయకరావు పేటకు చెందిన పలువురు ప్రముఖులు 150 పుస్తకాలతో ఘనంగా సత్కరించారు. కాసర్ల శ్యా మ్ పాటలు పాడి ఆహుతులను అలరించారు. కార్యక్రమంలో వేటూరి సాహితి పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు చక్కా సూర్యనారాయణ, సినీ మాటల రచయిత ఆకెళ్ళ శివప్రసాద్, సినీ నటు లు వడ్లమాని శ్రీనివాస్, ఐడీబీఐ బ్యాంక్ జనరల్ మేనేజరు సూర్య కిరణ్‌శర్మ మల్లాది, ఆది స్వరూప్ పట్నాయక్, ప్రముఖులు పాల్గొన్నారు.

# విశాఖకు ఏఐజీ హాస్పిటల్స్ కు.. 9 ఎకరాలు కేటాయింపు

క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 29, ఏపీలో వైద్య రంగాన్ని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా విశాఖపట్నంలో ప్రపంచస్థాయి ఆరోగ్య సంరక్షణ, విద్య, పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు హైదరాబాద్‌కు చెందిన ఆసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ హాస్పిటల్స్ (ఏఐజీ)కు విశాఖలో భూమి కేచాయించడానికి.. బుధవారం (జనవరి 28) సమావేశమైన ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎండాడ ప్రాంతంలో 9.04 ఎకరాలను ఏఐజీ హాస్పిటల్స్ సంస్థకు కేటాయించేందుకు సుముఖత వ్యక్తం చేసింది. అయితే ఈ భూమి కేటాయింపు ప్రభుత్వం నిర్ణయించిన షరతులకు లోబడి ఉండనున్నట్లు తెలుస్తోంది. కాగా, ఇదే కాకుండా మరికొన్ని సంస్థలకు కూడా భూకేటాయింపులు చేసింది కేబినెట్.


ఎకరం రూ. 5 కోట్లు?

కాగా, ఏఐజీ హాస్పిటల్స్ సంస్థ మొత్తం 15 ఎకరాలను కేటాయించాల్సిందిగా కోరినట్లు తెలుస్తోంది కానీ ఏపీ ప్రభుత్వం.. వివాదాలు లేని 9.04 ఎకరాల భూమి కేటాయించేందుకు అనుమతి ఇచ్చినట్లు సమాచారం. అంతేకాకుండా ఆ సంస్థ స్థలాన్ని తక్కువ ధరకు భూములు ఇవ్వాలని కోరినా.. మార్కెట్ రేటు ప్రకారమే ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఒక్కో ఎకరాన్ని రూ. 5 కోట్ల చొప్పును ఇచ్చేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధమైందని ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై ప్రభుత్వం అధికారికంగా వివరాలు వెల్లడించలేదు.

కాగా, అత్యాధునిక 800 పడకలు గల ఏఐజీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.. భారత్‌లోని అతిపెద్ద ఆసుపత్రులలో ఒకటి. ఏఐజీ హాస్పిటల్స్‌లో 8 కీలక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఉన్నాయి. ఇవి సమగ్ర ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్నాయి. మెడికల్ ఓ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, లివర్ సైన్సెస్, ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్, పల్మనరీ సైన్సెస్, రీనల్ సైన్సెస్, ఆంకాలజీ, కార్డియాక్ సైన్సెస్, ఒబెసిటీ ఓ మెటబాలిక్ థెరపీ వంటి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల్లో నిత్యం పరిశోధనలు జరుగుతున్నాయి.

దేశంలో తొలిసారి..

కాగా, తీవ్రమైన జీర్ణకోశ సమస్యలకు కారణమయ్యే హెలికోబాక్టర్ పైలోరీ (హెచ్.పైలోరీ) ఇన్‌ఫెక్షన్‌ను గుర్తించే శ్వాస పరీక్ష గచ్చిబౌలిలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఏఐజీ)లో తొలిసారి అందుబాటులోకి వచ్చింది. ఇలాంటి సౌకర్యం మొదటిది కావడం గమనార్హం. పీవై టెస్టుగా వ్యవహరించే ఈ పరీక్ష కేంద్రాన్ని బుధవారం (జనవరి 28) ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి ప్రారంభించారు. నోబెల్ బహుమతి గ్రహీత, హెచ్ పైలోరీ బ్యాక్టీరియాను కనుగొన్నారు. ప్రొఫెసర్ బారీ మార్షల్ ఈ పీవై టెస్టును అభివృద్ధి చేశారు. ట్రైమెడ్ సంస్థ ఈ కిట్‌ను తయారు చేసింది.



# సినిమా



## విమానం నడిపే ఏకైక హీరోయిన్..

సినీ పరిశ్రమలో, నటనకు మించి బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన తారలు చాలా మంది ఉన్నారు. వివిధ రంగాల్లో అద్భుతమైన ప్రతిభ కలిగినవారు.. తమకు ఇష్టమైన రంగాలను వదిలి సినిమాల్లో సెటిల్ అయ్యారు. అయితే సినిమాల్లో తమకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న తర్వాత ఇప్పుడు తమకు ఇష్టమైన రంగాల్లోకి అడుగుపెడుతున్నారు. హీరో అజిత్ ప్రస్తుతం రేసింగ్ లో పాల్గొంటున్నాడు. అలాగే అజిత్ కు పైలెట్ లైసెన్స్ ఉందన్న సంగతి తెలిసిందే. ఆయన డ్రోన్, హెలికాప్టర్ ప్రాజెక్టులకు కన్సల్టెంట్‌గా పనిచేశారు. అలాగే ఓ హీరోయిన్ సైతం పైలెట్ లైసెన్స్ కలిగి ఉంది. ఈ హీరోయిన్ కూడా విమానం నడపడానికి పైలట్ లైసెన్స్ కలిగి ఉంది. ఆ నటి ఎవరో తెలుసా? తమిళం, తెలుగు, మలయాళం, హిందీ సహా భారతీయ చిత్ర పరిశ్రమలోని అనేక మంది ప్రముఖ నటులతో ఎన్నో చిత్రాలను అందించిన ఈ నటి, సూపర్ స్టార్ రజనీకాంత్, విశ్వనటుడు కమల్ హాసన్, చిరంజీవిలతో అనేక చిత్రాలలో నటించింది. ఆమె బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్‌తో మూడు చిత్రాలలో నటించింది.

ఈ నటి మరెవరో కాదు సీనియర్ హీరోయిన్ మాధవి..ఆమె 1976లో 14 సంవత్సరాల వయసులో తూర్పు పడమర సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. 1979లో 'పుదియ తోరణగల్' చిత్రంతో తమిళంలోకి ఎంట్రీ ఇచ్చింది. అప్పట్లో చిరంజీవితో అత్యధిక చిత్రాల్లో నటించింది. 1981లో, ఆమె ఒకే సంవత్సరంలో 9 తమిళ చిత్రాలలో నటించి, ఆ సమయంలో అత్యధిక పారితోషికం తీసుకునే నటిగా నిలిచింది. 1996లో, ఆమె రాల్ఫ్ శర్మ అనే వ్యాపారవేత్తను వివాహం చేసుకుని, అమెరికాలోని న్యూజెర్సీలో స్థిరపడింది. ఆ తర్వాత విమానాలు నడపడం నేర్చుకోవడం ప్రారంభించింది. కఠినమైన శిక్షణ తర్వాత, ఆమె యునైటెడ్ స్టేట్స్‌లో పైలట్ లైసెన్స్ పొందింది. ప్రస్తుతం, ఆమె స్వయంగా చిన్న సింగిల్ ఇంజిన్ విమానాలను నడపడంలో ప్రావీణ్యం సంపాదించింది.





## ఒకే ఒక్క గ్లాస్.. మీ జీవితాన్నే మార్చేస్తది..

బార్లీలో ఔషధ గుణాలతోపాటు.. ఎన్నో పోషకాలు దాగున్నాయి.. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.. అందుకే.. బార్లీ నీటిని తాగాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి బార్లీ నీళ్లు శరీరానికి శక్తినిచ్చి, వేడిని తగ్గించే ఒక అద్భుతమైన ఆరోగ్యకరమైన పానీయం. దీనిని బార్లీ గింజల నుండి తయారు చేస్తారు. దీనిని బార్లీ రైస్ లేదా బార్లీ జావా అని కూడా పిలుస్తారు. బరువు తగ్గాలనుకునే వారికి, ముఖ్యంగా ఎండాకాలంలో శరీరం డీహైడ్రేట్ అవ్వకుండా కాపాడుకోవడానికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎండలో బయటికి వెళ్లి వచ్చిన తర్వాత ఈ పానీయం తాగడం చాలా మంచిది.

బార్లీలో ఎన్నో పోషకాలు.. మరెన్నో ప్రయోజనాలు..

బార్లీ నీటి (ద్ఘుతీశ్రీవఎ ఔఖ్వతీ) లో యాంటీఆక్సిడెంట్లతోపాటు.. ఫైబర్, విటమిన్లు (విటమిన్ దీ6), ఖనిజాలు (మాంగనీస్, ఫాస్పరస్, పొటాషియం, ఐరన్) ఉంటాయి.. ఇందులో కేలరీలు, కొలెస్ట్రాల్ చాలా తక్కువగా ఉంటాయి. బార్లీ నీరు శరీర ఉష్ణోగ్రతను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇంకా.. బరువు తగ్గడం, రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది.. ఇంకా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.

బార్లీ నీటిని ఇలా తయారు చేసుకోండి..

బార్లీ నీళ్లు తయారుచేయడానికి, ముందుగా 2 టేబుల్ స్పూన్ల బార్లీ గింజలను శుభ్రమైన నీటితో కడగాలి. తరువాత, ఒక గిన్నెలో 1 లీటరు నీటిని తీసుకొని, శుభ్రం చేసిన బార్లీ గింజలను అందులో వేయాలి. లేదంటే.. బార్లీ పొడిని కూడా ఉపయోగించవచ్చు.. స్టవ్ ఆన్ చేసి, మీడియం ఫ్లేమ్‌లో బార్లీ గింజలు బాగా మెత్తగా ఉడికే వరకు మరిగించాలి. గింజలు ఉడికి, లావుగా మారడం, నీటి రంగు మారడం, మంచి వాసన రావడం పర్ఫెక్ట్ తయారీకి సూచనలు.. ఈ ప్రక్రియలో బార్లీలో ఉన్న పోషకాలన్నీ నీటిలోకి చేరతాయి. ఆ తర్వాత తగినంత ఉప్పు లేదా నిమ్మరసం కలుపుకుని లేదా అలానే బార్లీ నీటిని తాగవచ్చు.. రోజుకు 1-2 గ్లాసుల బార్లీ నీరు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది.

పరగడుపున బార్లీ నీళ్లు తాగితే..

పరగడుపున బార్లీ నీళ్లు తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఇందులో విటమిన్లు, మినరల్స్, ఫైబర్ కంటెంట్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన ఫైబర్‌ను అందిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ది బెస్ట్ రెసిపీగా చెప్పబడుతుంది. వాంతులు అవుతున్నప్పుడు, శరీరం డీహైడ్రేట్‌గా ఉన్నప్పుడు బార్లీ నీళ్లు తాగడం వలన తక్షణ ఉపశమనం లభిస్తుంది. కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. ఈ పానీయం తాగినప్పుడు చాలా ఉపశమనంగా, సురక్షితంగా ఉంటుంది.



## ఆముదం తీసుకుంటే మలబద్ధకం, గ్యాస్ నయమవుతాయా?

ఆముదం నూనెను చాలా కాలంగా ఇంటి వైద్యంలో భాగంగా ఉపయోగిస్తున్న సంగతి తెలిసిందే. ఇది చర్మం, జుట్టు, జీర్ణ సమస్యలకు ప్రయోజనకరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు సైతం అంటున్నారు. ఆముదంలోని పోషకాలు శరీరాన్ని వివిధ మార్గాల్లో ప్రభావితం చేస్తాయి. అందుకే చాలా మంది దీనిని తమ జీవనశైలిలో భాగంగా క్రమం తప్పకుండా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా పేగులకు సంబంధించిన సమస్యలను వదిలించుకోవడానికి ఆముదం భలేగా ఉపయోగపడుతుంది. శరీరం నుంచి వ్యర్థాలను తొలగించడంలో పేగులు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పేగులు సరిగ్గా పనిచేయకపోతే మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తలెత్తుతాయి. అలాంటి సందర్భాలలో చాలా మంది ఆముదం నూనెను ఉపయోగిస్తారు. కానీ ఈ నూనె ప్రభావం అందరికీ ఒకేలా ఉండదు. నూనెను అధికంగా లేదా సరైన విధంగా ఉపయోగించకపోతే సమస్య తగ్గకపోవడానికి బదులుగా మరింత తీవ్రతరం అవుతుంది. అందువల్ల ఆముదం, పేగుల ఆరోగ్యానికి ఏ విధంగా వినియోగించాలి? ఆముదం నిజంగా పేగులను శుభ్రపరుస్తుందా? ఎంత మోతాదులో దీనిని తీసుకోవాలి? వంటి విషయాలు ఇక్కడ తెలుసుకుందాం..

ఆముదం నిజంగా పేగులను శుభ్రపరుస్తుందా?

ఆముదం నూనెలో ప్రధానంగా రిసినోలిక్ ఆమ్లం ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తుంది. అంతేకాదు, ఇది పేగు కండరాలను సక్రియం చేయడానికి కూడా సహాయపడుతుంది. ఆముదం నూనెను తీసుకున్న తర్వాత ప్రేగుల కదలికలు పెరుగుతాయి. ఇది కడుపును శుభ్రపరచడాన్ని సులభతరం చేస్తుంది. అంతేకాకుండా ఇందులో ఉన్న కొవ్వు ఆమ్లాలు జీర్ణ రసాలను సక్రియం చేస్తాయి. అందుకే కొంతమంది దీనిని మలబద్ధకం సమస్యలకు ఉపయోగిస్తారు. కానీ మోతాదు, సరైన పద్ధతిపై శ్రద్ధ చూపడం కూడా చాలా ముఖ్యం. నిపుణుల సలహా లేకుండా దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు తిమ్మిరి, బలహీనత కూడా వస్తుంది.

ఆముదం ఏ సమస్యలకు ఉపయోగపడుతుంది? ఈ నూనెను మలబద్ధకం కోసం ఉపయోగిస్తారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కడుపు భారాన్ని తగ్గిస్తుంది. కొంతమంది దీనిని గ్యాస్, ఉబ్బరం నుంచి ఉపశమనం పొందటానికి కూడా ఉపయోగిస్తారు. బాహ్యంగా ఇది కీళ్ల నొప్పులు,పొడి చర్మానికి ఉపయోగిస్తారు. జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, పోషణకు ఆముదం నూనె మంచిది.

## బట్టబయలైన పాక్ దొంగ వేశాలు..

భారతదేశంతోపాటు శ్రీలంకలో జరిగే ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 నుంచి బంగ్లాదేశ్ జట్టును మినహాయించిన తర్వాత , పాకిస్తాన్ జట్టు కూడా బంగ్లాదేశ్‌కు మద్దతునిస్తూ టోర్నమెంట్‌ను బహిష్కరించాలని పిలుపునిచ్చింది. అయితే, అన్ని ఊహాగానాల మధ్య, పాకిస్తాన్ 2026 టీ20 ప్రపంచ కప్ కోసం తన జట్టును ప్రకటించడమే కాకుండా, టోర్నమెంట్‌లో పాల్గొనడానికి విమాన టిక్కెట్లను కూడా బుక్ చేసుకుంది. దీంతో ఇన్నాళ్లు పాక్ ఆడిన దొంగాట బట్టబయలైంది.

బంగ్లాదేశ్ నిష్క్రమణతో పాకిస్తాన్ బెదిరింపులు..

ఐసీసీ పదే పదే ప్రయత్నించినప్పటికీ భారతదేశంలో జరిగే 2026 టీ20 ప్రపంచ కప్ నుంచి బంగ్లాదేశ్ టోర్నమెంట్ నుంచి తప్పుకోవాలని నిర్ణయం తీసుకుంది. ఆ తర్వాత పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ ఒక మీడియా ఇంటర్వ్యూలో, పాకిస్తాన్ బహిష్కరించే అవకాశం ఉందని సూచించాడు. ఈ తరువాత, పాకిస్తాన్ క్రికెట్ జట్టు భారతదేశంతో జరిగే ప్రపంచ కప్ మ్యాచ్‌ను బహిష్కరించవచ్చని నివేదికలు వెలువడ్డాయి.

పాకిస్తాన్ ఏం చేసిందంటే..?

పాకిస్తాన్ బహిష్కరణ గురించి సోషల్ మీడియాలో విస్తృతమైన ఊహాగానాలు చెలరేగాయి. ఇంతలో, ఫిబ్రవరి 7న ప్రారంభమయ్యే 2026 టీ20 ప్రపంచ కప్ కోసం పాకిస్తాన్ తన విమాన టిక్కెట్లను బుక్ చేసుకున్నట్లు ఇప్పుడు బయటపడింది. పాకిస్తాన్ క్రికెట్ జట్టు శ్రీలంకలోని కొలంబోకు ప్రయాణించడానికి జట్టు సభ్యులకు టిక్కెట్లు బుక్ చేసుకుంది. టెలికాం ఆసియా స్పోర్ట్ ప్రకారం, జట్టు లాహోర్ నుంచి ఆస్ట్రేలియాతో ఎయిర్ శ్రీలంక విమానంలో బయలుదేరుతుంది.

పాకిస్తాన్ మ్యాచ్‌లు ఎక్కడ ఆడుతుందంటే..?

ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభమయ్యే ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 హైబ్రిడ్ మోడల్‌ను ఉపయోగించి జరుగుతుంది. పాకిస్తాన్ తన అన్ని మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడనుంది. సెమీ-ఫైనల్స్‌కు చేరుకుంటే, కీలకమైన మ్యాచ్ కూడా శ్రీలంకలోనే జరుగుతుంది.



## 'ఫ్యూచర్ హార్దిక్ పాండ్య'.

2025-26 సీజన్ రంజీ ట్రోఫీ లీగ్ దశ మ్యాచ్‌లో మధ్యప్రదేశ్ జట్టు మహారాష్ట్రతో తలపడింది. మహారాష్ట్ర తరపున ఆడుతున్న "ఫ్యూచర్ హార్దిక్ పాండ్యా"గా పేరుగాంచిన రాజ్‌వర్ధన్ హంగర్‌గేకర్ తన డేంజరస్ బౌలింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ నేతృత్వంలోని మధ్యప్రదేశ్ జట్టు బ్యాట్స్‌మెన్‌ను హంగర్‌గేకర్ భయపెట్టాడు. అతను ఐదు వికెట్లు పడగొట్టాడు. దీని కారణంగా మధ్యప్రదేశ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 187 పరుగులకే ఆలౌట్ అయింది. దీనికి ప్రతిస్పందనగా, మహారాష్ట్ర రెండు వికెట్లు కోల్పోయి 52 పరుగులు చేసింది. ప్రస్తుతం, మహారాష్ట్ర జట్టు మొదటి ఇన్నింగ్స్ ఆధారంగా 135 పరుగులు వెనుకబడి ఉంది.

మధ్యప్రదేశ్ జట్టు ఎన్ని పరుగులు చేసింది..?

ఇండోర్ మైదానంలో మొదట బ్యాటింగ్ చేసిన మధ్యప్రదేశ్ జట్టుకు దారుణమైన ఆరంభం లభించింది. కొత్త ఎర్ర బంతితో తొలి ఐదు ఓవర్లలో హంగర్గేకర్ మూడు వికెట్లు పడగొట్టాడు. మధ్యప్రదేశ్, ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ (2 పరుగులు)ను కూడా పెవిలియన్ చేర్చాడు. మధ్యప్రదేశ్ తరపున శుభమ్ దూబే 29 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగతా బ్యాట్స్‌మెన్ ఎవరూ క్రీజులో నిలవలేకపోయారు. జట్టు 61 ఓవర్లలో 187 పరుగులకు ఆలౌట్ అయింది.

మొదటి రోజు మహారాష్ట్ర ఎన్ని పరుగులు చేసింది..?

మహారాష్ట్ర తరఫున బౌలింగ్ చేసిన హంగర్గేకర్ అద్భుతమైన బౌలింగ్ వేసి 14 ఓవర్లలో 44 పరుగులిచ్చి ఐదు వికెట్లు పడగొట్టాడు. జలజ్ సక్సేనా, అర్షిన్ కులకర్ణి చెరో రెండు వికెట్లు పడగొట్టారు. సమాధానంగా, మొదటి రోజు ఆట ముగిసే సమయానికి మహారాష్ట్ర రెండు వికెట్లకు 52 పరుగులు చేసింది. పృథ్వీ షా 14 పరుగులకే ఔటయ్యాడు. కులకర్ణి 27 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు.

రాజ్‌వర్ధన్ హంగర్గేకర్ ప్రదర్శన..

రాజ్‌వర్ధన్ హంగర్‌గేకర్ గురించి చెప్పాలంటే, అతను భారతదేశం 2022 అండర్-19 ప్రపంచ కప్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతని ఫాస్ట్ బౌలింగ్‌తో పాటు, అతను బ్యాట్ ఆర్డర్‌లో ఉపయోగకరమైన సహకారాన్ని అందించగలడు. హంగర్‌గేకర్ ఇప్పటివరకు ఆరు ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 18 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో బ్యాట్‌తో 34 పరుగులు చేశాడు. అతను ఐపీఎల్‌లో చెన్నై, లక్నో తరపున కూడా ఆడాడు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H No: 21-119, West Ibrahimpatnam, Krishna, Andhra Pradesh - 521456. . Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2844. Ph:9849707349 email:kvp6858@gmail.com